ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ

జిల్లా వార్తలు

శనివారం 10 ఆగస్టు 2024 | 5

15న కాకినాడకు డిప్యూటీ సీఎం

» స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొననున్న పవన్

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 9: ఈనెల 15న కాకినాడ నగరానికి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ విచ్చేయనున్నారు. ఆ రోజు కాకినాడ పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసులనుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోంది.

'చేప'ట్టలేక..



(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

» జిల్లాలో పూర్తిగా మూలనపడ్డ ఫిష్ ఆంధ్రా దుకాణాలు
» ఎక్కడికక్కడ వీటిని మూసేసి భారం తొలగించుకున్న వ్యాపారులు
» కూటమి ప్రభుత్వం రాకతో ఒత్తిళ్ల నుంచి తప్పించుకున్న దుకాణదారులు
» గత వైసీపీ ప్రభుత్వంలో అవసరం లేకున్నా ఆర్భాటంగా పథకం ప్రారంభం
» లబ్ధిదారులతో బలవంతంగా 47 దుకాణాలు తెరిపించిన మత్స్యశాఖ
» నిర్వహణ భారమై, వ్యాపారం అసలేం లేక వ్యాపారుల లబోదిబో
» అయినా తెరవాలంటూ నాడు అధికారులు ఒత్తిడితో అప్పులపాలు
» ప్రభుత్వం మారడంతో భయం వీడి సమస్యల నుంచి బయటకు రాక
» పథకం విఫలమైనా ఇంకో 294 కొత్త స్టాళ్ల ప్రతిపాదనల ఆమోదానికి అధికారుల ఎదురుచూపు

జిల్లాలో ఫిష్ ఆంధ్రా దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయి. వైసీపీ ప్రభుత్వం దిగిపోవడంతో వ్యాపారుల్లో ధైర్యం పెరిగి వాటిని ఎక్కడికక్కడ మూసేశారు. వ్యాపారాలు లేకపోయినా తెరిచి ఉంచాలన్న అధికారుల ఒత్తిళ్లతో ఇంతకాలం అప్పులు చేస్తూ భారంగా నడిపిన దుకాణాలను వ్యాపారులు ఇప్పుడు పక్కన పడేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడం, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన గత వైసీపీ సర్కారు చివరకు యువతతో ఫిష్ ఆంధ్రా దుకాణాలు ఏర్పాటు చేయించింది. అసలేమాత్రం ఇవి అవసరం లేకపోయినా ఆర్భాటంగా జిల్లాలో పథకం అమలు చేసింది. లబ్ధిదారులు ఎవరూ ముందుకు రాకపోయినా వారిని బతిమాలి, రుణ సదుపాయం కల్పిస్తామని ఫిష్‌ఆంధ్రా షాపులు ఏర్పాటు చేయించారు. ఈ దుకాణాలవద్దకు చేపలు కొనడానికి కొనుగోలుదారులు ఎవరూ రాక తక్కువ సమయంలో ఇవన్నీ పడకేశాయి. జిల్లాలో అతికష్టంపై 42 ఏర్పాటు చేయగా వీటిలో వ్యాపారం లేక విద్యుత్తు బిల్లులు చెల్లించడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి వ్యాపారులకు దాపురించింది. దీంతో మూసేయడానికి సిద్ధపడగా, నాటి ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి నడిచేలా చేసింది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ధైర్యం వచ్చిన లబ్ధిదారులను దుకాణాలను పూర్తిగా మూసిపారేశారు. ఈ పథకం విఫలమైనా జిల్లా మత్స్యశాఖ అధికారులు కొత్తగా మరో 294 దుకాణాలు ఏర్పాటు చేయాలన్న పాత ప్రతిపాదనలకు కొత్త ప్రభుత్వం అనుమతి ఇస్తుందేమోనని ఎదురుచూస్తుండడం విశేషం.

ఎక్కడికక్కడ తుస్..

చేపలు, రొయ్యల ఉత్పత్తి చేసే రైతులకు గిట్టుబాటు ధర అందించడం, మత్స్య ఉత్పత్తుల వినియోగం పెంచడం కోసం కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని గతంలో ప్రవేశపెట్టింది. దీనికింద లబ్ధిదారులకు కొంత రుణం ఇవ్వడానికి ముందుకు వచ్చింది. కానీ ఈ విషయాలన్నీ పక్కనపడేసి గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఫిష్ ఆంధ్రా పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేయించింది. పూర్తిగా తమ ప్రభుత్వ పథకం అంటూ ఏకంగా అప్పటి సీఎం జగన్ ఫొటోలతో ప్రచారం చేసుకుంది. పథకంలో భాగంగా నిరుద్యోగ యువతనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. కానీ వీటికి పెద్దగా స్పందన రాలేదు. పెద్దగా లాభాలు కూడా వచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతో ఎవరూ ఈ దుకాణాలు తీసుకోవడానికి ముందుకు రాలేదు. దీంతో పరువు పోకుండా ఉండేందుకు పార్టీకి చెందిన కొందరు నేతల ద్వారా బలవంతంగా 2022-2023లో కొందరు లబ్ధిదారులను ఎంపిక చేసింది. వీరి ద్వారా మున్సిపాల్టీలు, పంచాయతీల పరిధిలో రహదారుల పక్కన లీజుకు స్థలాలు కేటాయించి ఫిష్‌ఆంధ్రా స్టాళ్లు ఏర్పాటు చేయించింది. అందులో భాగంగా జిల్లాలో దాదాపు 412 గ్రామాల్లో దశలవారీగా స్టాళ్ల ఏర్పాటుకు నిర్ణయించింది. తొలిదశ కింద 294 మినీ అవుట్ లెట్లు, పది ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్యశాఖ ప్రతిపాదించింది. పథకానికి పెద్దగా స్పందన రాకపోవడంతో అతికష్టంపై జిల్లాలో 47చోట్ల మాత్రమే స్టాళ్లను ఏర్పాటు చేయించింది. స్టాళ్ల నిర్వహకులకు రహదారుల పక్కన స్థలాలు కేటాయించడంతోపాటు స్థానికంగా మత్స్య ఉత్పత్తుల హోల్‌సేల్ అమ్మకందారులతో స్టాళ్ల నిర్వాహకులతో భాగస్వామ్యం కుదిర్చింది. స్టాళ్ల నిర్వాహకులు అడిగినప్పుడల్లా వ్యాపారులు వీరికి చేపలు, రొయ్యలు, పీతలు, ఇతర ఎండు చేపలు సరఫరా చేయాలని నిబంధనలు విధించింది. స్థానికంగా దొరికే మత్స్య ఉత్పత్తులను సొంతంగా కొనుగోలు చేసి స్టాళ్లలో విక్రయించుకోవచ్చని కూడా నిర్వాహకులకు తెలిపింది. ఈ యూనిట్‌కు అయ్యే ఖర్చులో లబ్ధిదారుడి వాటా 10శాతం కాగా, 90శాతం రుణం కింద మంజూరు చేశారు. ఆ తర్వాత 40శాతం సబ్సిడీ సొమ్మును లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఇది కూడా కేంద్రం ఇచ్చిన డబ్బులే. ఇలా జిల్లాలో గతేడాది 47మందితో స్టాళ్లను ఏర్పాటు చేయించిన ప్రభుత్వం ఆ తర్వాత ఈ అవుట్‌లెట్లకు కావాల్సిన పరికరాలు ఇవ్వకుండా చేతులు ఎత్తేసింది. ప్రారంభించిన అవుట్‌లెట్లకు చేపల సరఫరా కూడా హోల్‌సేల్ వ్యాపారుల నుంచి సక్రమంగా జరగలేదు. దీంతో పలుచోట్ల దుకాణదారులు ఆరంభంలో బయట మార్కెట్లనుంచి కొనుగోలు చేసి తెచ్చి విక్రయించేవారు. దీంతో లాభాల మాట అటుంచి ఖర్చు తడిసి మోపెడైంది. ప్రత్తిపాడు, తుని, పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ, కాకినాడ రూరల్ తదితర నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో సరుకు అమ్ముడవక రోజుల తరబడి చేపలను నిల్వ చేయలేక నిర్వాహకులకు నష్టాలే గతయ్యాయి. ఒక్కో దుకాణానికి కరెంట్ బిల్లులు రూ.6వేలనుంచి రూ.8వేలవరకు రావడంతో స్టాళ్ల నిర్వాహకులు బెంబేలెత్తిపోయి ఏకంగా దుకాణాలు తెరవడమే మానేశారు. ఇలా జిల్లాలో సగానికిపైగా దుకాణాలు ఎప్పుడు చూసినా మూసే ఉంటున్నాయి. దీంతో ఫిష్ ఆంధ్రా పథకం జిల్లాలో అట్టర్‌ఫ్లాప్ అయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్దకు జనమైతే కన్నెత్తి చూడడమే మానేశారు. దీంతో వ్యాపారాలు లేక, ఖర్చులు పెరిగి ఏర్పాటు చేసిన స్టాళ్లు నిరుపయోగంగా మారాయి. దీంతో వీటిని మూసేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. కానీ ప్రభుత్వం పరువు పోతుందన్న భయంతో అధికారులు ఒత్తిడి తెచ్చి కొనసాగించేలా చేశారు. అప్పులు పెరిగిపోయి వ్యాపారులు బాధపడుతున్నా పట్టించుకోలేదు. మూసేస్తే ఇచ్చిన సబ్సిడీ డబ్బులు కట్టాలంటూ వేధించారు. ఈ ఏడాది ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు కూడా ఇలాగే అధికారులు ఇబ్బంది పెట్టారు. దీంతో కష్టమే అయినా భారంగా వీటిని నడిపించారు. ఒక్కరంటే ఒక్క వినియోగదారుడు రాకపోయినా దుకాణం తెరిచి కూర్చోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వం మారి కూటమి అధికారంలోకి రావడంతో దుకాణదారుల్లో ధైర్యం వచ్చింది. ఇంతకాలం పంటికింద బిగువపెట్టుకున్న బాధను బయటకు వదిలి దుకాణాలను ధైర్యంగా మూసేశారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక బెంగపడుతున్నారు. అటు ప్రభుత్వం మారడంతో అధికారులు కూడా ఏంచేయలేక మౌనంగా కూర్చున్నారు.

ఇంకా కొత్తవి ఏర్పాటు చేస్తారంట..

ఒకపక్క బేరాలు లేక, నిర్వహణ ఖర్చులు పెరిగిపోయి అప్పులపాలై వ్యాపారులు స్టాళ్లన్నీ మూసేస్తే అధికారులు కొత్తగా మరో 294 దుకాణాల ఏర్పాటుకు గత ప్రభుత్వంలో సిద్ధం చేసిన ప్రతిపాదనలను కదపడానికి చూస్తుండడం విశేషం. కొత్త ప్రభుత్వం వీటికి అనుమతి ఇస్తే తెరవడానికి సిద్ధంగా ఉన్నామంటూ పైఅధికారులకు వివరాలు పంపించారు. అనుమతి వస్తే వెంటనే ప్రారంభిస్తామని చెప్తున్నారు. కళ్లముందే పథకం విఫలమై దుకాణాలన్నీ మూసేసినా అధికారుల్లో మాత్రం పాత ప్రభుత్వ వాసనలు ఇంకా పోకపోవడం విశేషం. జిల్లా లో 76 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉంది. సముద్రం వేటపై ఆధారపడి 43వేల కుటుంబాలు జీవనం సాగిస్తుండగా ఏటా జిల్లాలో 2.50లక్షల టన్నుల వరకు చేపలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటి వినియోగం స్థానికంగా ఎక్కడికక్కడ సంతలు, మార్కెట్లు, ఎగుమతుల ద్వారా ఎప్పటికప్పుడు విక్రయాలు జరుగుతున్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా ప్రత్యేకంగా గత ప్రభుత్వం తన ప్రచారం కోసం ఫిష్ ఆంధ్రా స్టాళ్లు తెరిచి సబ్సిడీ నిధులు దుర్వినియోగం చేసింది.

శాస్త్రోక్తంగా సత్యదేవుడి సువర్ణ ధ్వజస్తంభ ఏర్పాటు

-7

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు

-7, 8లో

జిల్లాలో 21 మండలాలకు
కొత్త తహసీల్దార్లు

» నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన జిల్లా కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 9: జిల్లాలో 21మండలాలకు కొత్తగా తహసీల్దార్లను నియమిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్ శుక్రవారం ఉత్తర్వులను వెలువరించారు. ఆరుగురు డిప్యూటీ తహసీల్దార్లకు ఎఫ్ఏసీ బాధ్యతలను అప్పగించారు. తహసీల్దార్ల కొరత నేపథ్యంలో డిప్యూటీ తహసీల్దార్లకు ఎఫ్ఏసీ బాధ్యతలు ఇచ్చారు. ఎన్నికలకు ముందు వీరిని ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాలకు బదిలీచేశారు. ఎన్నికల నిర్వహణ పూర్తి కావడంతో ఇటీవల రిలీవ్‌అయి జిల్లాకు విచ్చేశారు. వీరికి సీసీఎల్ఏ గైడ్‌లైన్స్‌ను అనుసరించి పోస్టింగ్ ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు.

తహసీల్దారు పేరు	నియమించిన మండలం
1.ఎ.విశ్వనాథ్‌శాస్త్రి	కాకినాడ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ (మెజిస్ట్రీరియల్ సెక్షన్)
2.కె.రఘురామయ్య	కాకినాడ ల్యాండ్ రిఫార్మ్స్ స్పెషల్
3.పి.త్రినాథ్‌రావు	కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్)
4.వి.అమ్మాజీ	కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో (కేఆర్‌ఆర్‌సీ విభాగం తహసీల్దార్)
5.వీఎస్‌వీకేవీఆర్‌మూర్తి	తొండంగి తహసీల్దార్
6.టి.సుభాష్	కోటనందూరు తహసీల్దార్
7.జీవీఎస్ ప్రసాద్	తుని తహసీల్దార్
8.జేవీఆర్ రమేష్	జగ్గంపేట తహసీల్దార్
9.జె.చిరంజీవి	కిర్లంపూడి తహసీల్దార్
10.ఎం.సూర్యప్రభ	ప్రత్తిపాడు తహసీల్దార్
11.ఆర్.వి.వెంకటేశ్వరరావు	ఏలేశ్వరం తహసీల్దార్
12.కె.వి.మాధవరావు	రౌతులపూడి తహసీల్దార్
13.ఎస్.పోతురాజు	శంఖవరం తహసీల్దార్
14.సీహెచ్.వెంకటలక్ష్మి	పెద్దాపురం తహసీల్దార్
15.కె.చంద్రశేఖర్‌రెడ్డి	సామర్లకోట తహసీల్దార్
16.ఎస్ఎల్ఎన్ కుమారి	పిఠాపురం తహసీల్దార్
17.జి.చిన్నారావు	యు.కొత్తపల్లి తహసీల్దార్
18.కేవీవీ సత్యనారాయణ	గొల్లప్రోలు తహసీల్దార్
19.వి.జితేంద్ర	కాకినాడ అర్బన్ తహసీల్దార్
20.పీవీవీ గోపాలకృష్ణ	కరప తహసీల్దార్
21.ఎల్.శివకుమార్	కాజులూరు తహసీల్దార్

ఆరుగురు డిప్యూటీ తహసీల్దార్లకు ఎఫ్ఏసీ బాధ్యతలు..

1.ఎంవీఎస్ఎస్ఎన్ జగన్నాథం	కాకినాడ కలెక్టరేట్‌లో (కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్)
2.జీఎం రామ్‌కుమార్	పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్
3. ఎం.సూరిబాబు	తాళ్లరేవు తహసీల్దార్
4. ఆర్.శ్రీనివాస్	గండేపల్లి తహసీల్దార్
5. ఎస్.సత్యనారాయణ	కాకినాడ రూరల్ తహసీల్దార్
6. పీవీ సీతాపతి	పెదపూడి తహసీల్దార్

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడరూరల్, ఆగస్టు 9: 2024-25 విద్యా సంవత్సరంలో నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షకు జిల్లాలో 8వ తరగతి విద్యార్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. ఈ పరీక్ష డిసెంబరు 8న జరుగుతుందని, పరీక్ష ఫీజును సెప్టెంబరు 10లోపు చెల్లించాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబరు 6 చివరి తేదీ అన్నారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ కుటుంబ సంవత్సర ఆదాయం రూ.3,50,000లోపు ఉన్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులన్నారు. పరీక్ష ఫీజును ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా మాత్రమే చెల్లించాలని సూచించారు.

విజృంభిస్తున్న.. విషజ్వరాలు



జిల్లాలో జ్వరాలు వణికిస్తున్నాయి. వర్షాలు పడుతూ.. తగ్గుతూ ఉండడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ జ్వరాల బారిన పడి అస్వస్థతకు గురవుతున్నారు. రొంప, దగ్గు, తలనొప్పితో కూడిన జ్వరం వేధిస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, చికిత్స అందించాలని వారు కోరుతున్నారు. ప్రజలు పరిశుభ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



కోటనందూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

» ఆస్పత్రులకు క్యూకడుతున్న రోగులు
» వర్షాలకు ఎక్కడికక్కడ అపారిశుధ్య పరిస్థితులు
» పారిశుధ్యం మెరుగుపర్చాలంటున్న ప్రజలు

కోటనందూరు, ఆగస్టు 9: గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నా వైద్యసిబ్బంది పట్టించుకోవడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. కోటనందూరు, మండలంలోని కోటనందూరు, పాతకొట్టాంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే కోటనందూరు పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులను వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఉంది. దీంతో ప్రైవేట్ క్లినిక్‌పైనే రోగులు అందరూ ఆధారపడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలోని కోటనందూరు మండలం చివరిగా ఉండడంతో ఏ అధికారులు పర్యవేక్షించడానికి వచ్చిన సంఘటనలు లేవు. దీంతో ఇక్కడ అధికారులు దీన్ని ఆసరాగా తీసుకుని అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కోటనందూరు మండలంలోని జగన్నాథపురం, కాకరపల్లి గ్రామాల్లో 300మంది విషజ్వరాల బాధితులు ఉన్నారని సమాచారం. జిల్లా అధికార యంత్రాంగం గ్రామాల్లో పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు.

తాండవిస్తున్న అపారిశుధ్యం

కొత్తపల్లి, ఆగస్టు 9: కొత్తపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం వెనుక ఉన్నకాలనీలో కొంతకాలంగా అపారిశుధ్యం తాండవిస్తోంది. దీనికితోడు ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాలువలో ఉన్న చెత్త, చెదారాలు వీధి రోడ్డుకు ఎగదన్నుకు వస్తున్నాయి. దీంతో మురుగునీటిలో చెత్త చెదారాల్లో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ అక్కడే మలమూత్రాలు విసర్జించడంతో ఆ ప్రాంతమంతా దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. ఎండ సరిగా రాకపోవడం, బురదనీరు రోడ్డు పొడవునా నిండిపోవడంతో రోడ్డంతా నాచు పేరుకుపోయింది. దీంతో ఈ కాలనీ ప్రజలు దగ్గువచ్చినా, రొంప వచ్చినా, జ్వరం వచ్చినా కూతవేటు దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లకుండా ఆర్‌ఎంపీ ప్రాక్టీషనర్లతో వైద్యం చేయించుకుంటున్నారు. ఆరోగ్యకేంద్రానికి అతిదగ్గర్లోనే ఉన్న కాలనీలోకి సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు వెళ్లి సేవలందించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం,15రోజులుగా వర్షాలు నిరంతరంగా కురుస్తూనే ఉన్నా పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో ఎటువంటి పారిశుధ్య పనులు చేయడం లేదని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం వెనుక ఉన్న కాలనీలో తక్షణం పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధుల్లో బ్లీచింగ్, దోమల మందును పిచికారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ఇంటింటికీ రక్తపరీక్షలు సేకరించి మెరుగైన వైద్యం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం వెనుక కాలనీలో మురుగునీరు

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను ఆగస్టు 20, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన ఋణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నెం.	వినియోగదారు పేరు
శాఖ పేరు: అదనం	
068705017678	[illegible]
068705017307	బోయ శ్రీనివాసులు
శాఖ పేరు: అమలాపురం	
044105009906	మొహమ్మద్ అన్వార్ ఇమాన్
044105009910	మహ్మద్ అన్వార్ ఇమాన్
శాఖ పేరు: అనంతపురం	
043905017593	అంప గోని పరందామ
043905017403	[illegible]
043905017363	బి ఆశ్వర్థ నారాయణ
043905016628	[illegible]
[illegible]	[illegible]

ఋణ ఖాతా నెం.	వినియోగదారు పేరు
శాఖ పేరు: కడప-ఊటుకూరు	
436905000721	[illegible]
శాఖ పేరు: కడియం	
440905001553	[illegible]
శాఖ పేరు: కదిరి	
395405003142	తిరుమలశెట్టి భక్తప్రహ్లాద
395405003188	తిరుమలశెట్టి భక్తప్రహ్లాద
395405003131	ఎం. మంజునాథ రెడ్డి
శాఖ పేరు: కాకినాడ	
028005009048	[illegible]
[illegible]	[illegible]

ఋణ ఖాతా నెం.	వినియోగదారు పేరు
శాఖ పేరు: రాజమండ్రి-దానవాయిపేట	
118505004309	మహ్మద్ అన్వర్ ఇమాన్
118505004365	మహ్మద్ అన్వర్ ఇమాన్
శాఖ పేరు: రాజంపేట	
067605011009	[illegible]
067605010613	[illegible]
067605008614	[illegible]
శాఖ పేరు: రమణక్కపేట	
406505001194	[illegible]
406505000581	[illegible]
[illegible]	[illegible]

[illegible]

సం/-
అధీకృత అధికారి,
ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

సత్యదేవుడి ఎదుట స్వర్ణశోభిత ధ్వజస్తంభం

శాస్త్రోక్తంగా వేద పండితుల పూజలు



రెండు గోపురాల నడుమ ధగధగలాడుతున్న బంగారు ధ్వజస్తంభం.. పూజలు చేస్తున్న పండితులు



అన్నవరం, ఆగస్టు9: సత్యదేవుడి సువర్ణ ధ్వజస్తంభ ఏర్పాటు కార్యక్రమాలు శుక్రవారం శాస్త్రోక్తంగా పండితులు దాత చేతుల మీదుగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం షోడసోపచార పూజలను నెల్లూరుకు చెందిన దాతతో చేయించారు. అనంతరం నూతన ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణ గావించారు. చతుర్వేద పండితులు వేదాశీర్వచనాల అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు స్వర్ణశోభతో ధగధగలాడాయి. 300 కిలోల రాగిరేకుపై సుమారు 1800 గ్రాముల బంగారం వినియోగించగా, సుమారు రూ.2 కోట్లు వ్యయమైనట్టు దాత పేర్కొన్నారు. ఇన్చార్జి ఈవో రమేష్‌బాబు, పీఆర్వో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

అన్నవరం, ఆగస్టు9: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఈరంకి వెంకటశర్మ రూ.లక్ష విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దాత పీఆర్వో కృష్ణారావుకు అందజేయగా, దాతకు ప్రత్యేక దర్శనంతోపాటు ప్రసాదాలు అందజేశారు.

పీఆర్వో కృష్ణారావుకు విరాళం అందజేస్తున్న దాత వెంకటశర్మ



పాదగయ పుష్కరిణిలో స్నానాలు





రాజరాజేశ్వరీదేవి, పురుహుతికాఅమ్మవారికి పూజలు

పాదగయలో మహిళల శ్రావణ శుక్రవారం పూజలు

పిఠాపురం, ఆగస్టు9: కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రానికి శ్రావణ శోభతో కళకళలాడింది. ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పుష్కరిణిలో స్నానాలు ఆచరించిన మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి నోము ఆచరించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పాదగయలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఇళ్ల వద్ద శ్రావణ శుక్రవారం నోము ఆచరించే మహిళలు తెల్లవారుజాము నుంచే పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. రాత్రి వరకూ భక్తుల రద్దీ కొనసాగింది. శ్రావణ శుక్రవారం ఆచరించిన మహిళలు ఆలయంలో దీపాలు వెలిగించి పూజలు జరిపారు. ఉమాకుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో కొలువై ఉన్న రాజరాజేశ్వరీదేవి, అష్టాదశ శక్తి పీఠాల్లో దశమశక్తి పీఠానికి అధిష్ఠాన దేవతయిన పురుహుతికా అమ్మవార్లకు కుంకుమార్చన, పుష్పార్చన, విశేష పూజలు జరిగాయి. అమ్మవార్లతోపాటు కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామిలను భక్తులు దర్శించుకున్నారు. ఉచిత అన్నప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో, సహాయ కమిషనరు దుర్గాభవానీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

ప్రేమ విఫలమై.. బాలిక ఆత్మహత్య



నల్లజర్ల, ఆగస్టు 9: ప్రేమ విఫలం కావడంతో ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నల్లజర్ల మండలం ఘంటా వారి గూడెంలో జరిగింది. ఘంటా వారి గూడేనికి చెందిన పెనుమాక శ్రీనివాసరావు, సుశీల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా, చిన్న కుమార్తె లక్ష్మి(17) ఇంటర్ ప్రైవేటుగా చదువుతూ దూబచర్లలోని ఓ మందుషాపులో పనిచేస్తోంది. పక్కనే సెలూన్ షాపు నిర్వహిస్తున్న ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడు గ్రామానికి చెందిన శ్రీనుతో ప్రేమలో పడింది. ఇద్దరూ తరచు కలుస్తుండేవారు. ఇంట్లో విషయం తెలియడంతో వివాహం చేసుకోవాలని లక్ష్మి ఒత్తిడి చేయగా, శ్రీను మొహం చాటేశాడు. తాను మోసపోయానని మనస్తాపం చెందిన లక్ష్మి తన తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్లిన తరువాత మధ్యాహ్నం ఫోన్ చేసి మిమ్మల్ని చివరిసారిగా చూడాలనిపిస్తోంది.. త్వరగా ఇంటికి రండి.. చెప్పింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ విగతా జీవిగా కనిపించింది. స్థానికుల సహకారంతో లక్ష్మిని దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు స్థానిక వైద్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ స్టాలిన్ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తుండగా బంధువుల అడ్డుకున్నారు. దీంతో సీఐ దుర్గాప్రసాద్ అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రేమికుడు శ్రీను వచ్చి లక్ష్మి కుటుంబానికి న్యాయం చేసేవరకు ఇక్కడే ఉంచాలని మధ్యాహ్నం నుంచి సాయంత్రం 7 గంటల వరకు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య చర్చలు జరుగుతున్నాయి.

నాటుతుపాకీ, మందుగుండు పౌడర్ కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు

అన్నవరం, ఆగస్టు9: శంఖవరం మండలం వేలంగి గ్రామంలో నాటు తుపాకీ, మందుగుండు సామగ్రి కలిగి ఉన్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి నాటుతుపాకీ, మందుగుండు పౌడర్, సీసపుగుళ్లు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి చెప్పారు. అన్నవరం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను తెలిపారు. వేలంగికి చెందిన మొండి రాజు నాటుతుపాకీతో అదే గ్రామానికి చెందిన జగన్నాథం వెంకటశివకు చెందిన పెంపుడు కుక్కను కాల్చిచంపాడు. పోలీసులకు ఫిర్యాదుచేయగా ప్రత్తిపాడు సీఐ శేఖర్‌బాబు, అన్నవరం ఎస్ఐ వి.కిషోర్ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నాటుతుపాకీ తన అన్నదని, అతను మరణించడంతో తన వద్ద ఉందని, వెంకటశివకు చెందిన పెంపుడుకుక్క తన కోళ్లను చంపి తింటోందని, అందుకే కాల్చానని రాజు తెలిపాడు. నాటుతుపాకీ కలిగి ఉండడం నేరం కావడంతో నిందితుడిని అరెస్టు చేశామని డీఎస్పీ చెప్పారు.

ఏటీఎం కార్డులు మార్చి దొంగతనాలు.. వ్యక్తి అరెస్టు

కొవ్వూరు, ఆగస్టు9: ఏటీఎం కార్డులను మార్చి నగదు దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. నిడదవోలులోని రాయపేటకు చెందిన నిచ్చెనకోళ్ల శివరామకృష్ణ ఏటీఎంల వద్దకు వచ్చే వృద్ధులు, డబ్బులు తీయడంరాని వాళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతుంటాడు. డబ్బు తీయడం రానివారు ఏటీఎం నుంచి డబ్బు తీయమని కార్డు ఇస్తే తప్పుడు పిన్ ఎంటర్ చేసి డబ్బు రావడం లేదని, అసలు కార్డుకు బదులుగా డూప్లికేట్ కార్డు ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిపోతాడు. వేరొక ఏటీఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేసి జల్సా చేస్తుంటాడు. కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రేలంగి నారాయణరావుకు చెందిన ఏటీఎం కార్డును ఇలాగే ఏమార్చి రూ.33,500 దొంగతనం చేశాడు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శివరామకృష్ణపై రాజమహేంద్రవరం, విజయవాడ, కొవ్వూరులలో ఏడు కేసులున్నాయన్నారు. నిందితుడిని అరెస్టు చేసి మోటారుసైకిల్, దొంగతనానికి ఉపయోగించిన ఏటీఎం కార్డులను సీజ్ చేసినట్టు ఎస్ఐ శ్రీహరిరావు తెలిపారు. నగదు డ్రా చేయడానికి ఏటీఎంల వద్దకు వెళ్లినప్పుడు అపరిచితులకు పిన్ నెంబరు చెప్పవద్దన్నారు.

సెప్టెంబరు 14న జాతీయ లోక్‌అదాలత్ : పీడీజే

రాజమహేంద్రవరం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత ఆదేశించారు. శుక్రవారం ఆమె ఉమ్మడి జిల్లాలోని న్యాయమూర్తులతో వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. సెప్టెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, రాజీకి యోగ్యమైన క్రిమినల్, మోటారు వాహనాల ప్రమాదాలు, చెక్‌బౌన్స్, ప్రీ-లిటిగేషన్ కేసులు పెద్ద సంఖ్యలో పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అలాంటి కేసులను గుర్తించి ఆ జాబితా డీఎల్ఎస్ఏకి అందజేయాలన్నారు. ఇదే అంశంపై చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతోనూ చర్చించారు.

ఆదివాసీ రైతులకు వరం

చింతూరు డివిజనుకు 11 లిఫ్టు ఇరిగేషన్లు మంజూరు

రెండు వేల మంది రైతులకు లబ్ధి

చింతూరు, ఆగస్టు 9: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివాసీ రైతులకు వరం ప్రకటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజనులోని చింతూరు కూనవరం వరరామచంద్రపురం, ఎటపాక మండలాలకుగాను 11 లిఫ్టు ఇరిగేషన్లను సీఎం చంద్రబాబునాయుడు మంజూరుచేశారు. ఈ విషయాన్ని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో శుక్రవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని పలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈమేరకు చింతూరు ఐటీడీఏ పరిధిలో ఉన్న అవశ్యకతలను పొందుపర్చుతూ సీఎం కార్యాలయానికి చింతూరు ఐటీడీఏ నివేదిక పంపించడం జరిగిందని పీవో తెలిపారు. ఇందులో బాగంగా సీఎం చంద్రబాబునాయుడు చింతూరు ఐటీడీఏ పరిధిలోని రైతులకు రూ.2 కోట్ల నిధుల వ్యయంతో ఇరిగేషన్ ప్రాజెక్టులను మంజూరు చేశారన్నారు. దీంతో రెండు వేలమంది రైతులు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. పోలవరం ముంపు పరిధి లేని గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ఇప్పటివరకు ఏడాదిలో ఒకే పంటకు అవకాశం ఉన్న పొలాల్లో ఇకపై ఏడాదికి రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం కల్గింది.



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో కొండరెడ్ల కుటుంబాలకు కేటాయించిన స్టాండ్ సోలార్ సెట్‌ని ఆవిష్కరిస్తున్న ఏపీఈపీడీసీఎల్ రాజమండ్రి ఎస్ఈ కె.తిలక్‌కుమార్

ఇకపై కొండల్లోనూ విద్యుత్ కాంతులు

స్టాండ్ సోలార్ సెట్ల పంపిణీ.. దేశంలోనే తొలి పైలెట్ ప్రాజెక్టుగా చింతూరు డివిజన్

చింతూరు, ఆగస్టు 9: ఎక్కడో కొండలపై జీవనం సాగిస్తున్న కొండరెడ్ల ఆవాసాలు నేటికీ చీకటిలో మగ్గుతున్న విషయం తెలిసిందే. అంతటి ఎత్తైన ప్రదేశాలకు విద్యుత్ సరఫరా లైన్లను ఏర్పాటు చేయలేకపోవడమే దీనికి కారణం. అయితే ఇకపై ఆ ఆవాసాలు కూడా విద్యుత్ కాంతులతో కళకళలాడనున్నాయి. ప్రధానమంత్రి జన్‌మన్ యోజన పథకంలో భాగంగా కొండరెడ్ల ఆవాసాలకు స్టాండ్ సోలార్ సెట్ల ద్వారా విద్యుత్ వెలుగులు కల్పించనున్నారు. దేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రం ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. ఇందులో బాగంగా ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, ఎటపాక మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఏపీఈపీడీసీఎల్ రాజమండ్రి ఎస్ఈ తిలక్‌కుమార్‌లు 94 కొండరెడ్ల కుటుంబాలకు స్టాండ్ సోలార్ సెట్లను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు నలుగురు లబ్ధిదారులకు అందించగా, మిగిలినవి కొద్దిరోజుల్లోనే అందజేస్తామని ఎస్ఈ చెప్పారు. తర్వాత ఇదే తరహాలో రాష్ట్రంలోని విద్యుత్ సరఫరాలేని ప్రతి కొండరెడ్డి ఆవాసానికి ఈ పథకం వర్తించనుంది. పూర్తి సబ్సిడీతో ఒక్కో కుటుంబానికి రూ.50 వేల విలువగల సోలార్ సెట్‌ను అమర్చనున్నారు. ఈ సిస్టం ద్వారా ఐదు బల్బులు, ఒక ఫ్యాన్, ఒక లాప్‌ట్యాప్, ఒక మొబైల్‌కు సరఫరా అందనుంది. ఈ కార్యక్రమంలో ఏడీఈ మలాకి, లైన్ ఇన్‌స్పెక్టర్ కె.గణేష్ పాల్గొన్నారు.



ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో గిరిజన తెగల పెద్దలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

గిరిజన తెగల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

గిరిజన పెద్దలకు సత్కారం

రంపచోడవరం, ఆగస్టు9: ఏజెన్సీలోని అన్ని గిరిజన తెగలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని శాసన సభ్యురాలు మిరియాల శిరీషదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంత్‌కుమార్ ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏడు తెగలకు చెందిన గిరిజన పెద్దలను సన్మానించారు. ఎమ్మెల్యే శిరీషదేవి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన తెగలు గిరిజనాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపడుతామన్నారు. జీవో నెం.3ని పునరుద్ధరించే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి అన్ని గిరిజన తెగలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సబ్‌కలెక్టరు ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన తెగల సమన్వయంతో ఐటీడీఏ ద్వారా గిరిజనా ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడంపై గిరిజనులకు కృతజ్ఞతలు తెలిపారు. 1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో సకాలంలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాగా ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడీఎంహెచ్‌వో కార్యాలయంలో బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహించారు. ఏడు తెగలకు సంబంధించిన సంస్కృతిక సంప్రదాయాల స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్, ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

డిసెంబరు 14 నుంచి కాకినాడలో

యూటీఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలు

నేడు ది గోదావరి యూటీఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ పథకం ప్రారంభోత్సవం : ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి

దివాన్‌చెరువు, ఆగస్టు9: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర స్థాయి స్వర్ణోత్సవ మహాసభలు డిసెంబరు 14వ తేదీ నుంచి 17 వరకూ కాకినాడలో జరుగుతాయని ఏపీ యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్.అరుణకుమారి తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో శుక్రవారం ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యూటీఎఫ్ ఆతిథ్యమిస్తోందన్నారు. విద్యారంగంలో సమస్యలు, రావాల్సిన మార్పులు, ప్రత్యామ్నాయ విద్యావిధానాలు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి అంశాలపై చర్చిస్తామని చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. ఈ సదస్సులు విజయవంతం చేసే కార్యాచరణలో భాగంగా రెండు మూడు జిల్లాలకు కలిపి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవం సందర్భంగా మండల, జిల్లాస్థాయిల్లో ఉపాధ్యాయులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. కాగా యూటీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం రాజమహేంద్రవరంలో జరిగే కార్యక్రమంలో ది గోదావరి యూటీఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ పథకం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. దీనికి యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. అలాగే అమలాపురంలోని శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో జరిగే రాష్ట్ర విద్యాసదస్సుకు ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్ కేఎస్ లక్ష్మణరావు తదితర్లు హాజరవుతారని అరుణకుమారి తెలిపారు.



ఆర్టీసీ బస్సు ఢీకొని మృతిచెందిన నాగయ్య

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

కరప, ఆగస్టు9: ద్రాక్షారామ-యానాం రహదారిలో గొప్పరేవు వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు. స్థానికులు, గొల్లపాలెం పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం రాజానగరం మండలం ముక్కినాడకు చెందిన పలువురు యువకులు యానాం వెళ్లి మోటర్‌సైకిళ్లపై తిరుగు ప్రయాణమయ్యారు. కోలంక శివారు గొప్పరేవు వంతెనల మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న రామచంద్రపురం-యానాం ఆర్టీసీ బస్సును యువకులు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మేకల నాగయ్య(18) అనే యువకుడు మృత్యువాత పడగా అతని మిత్రులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. యువకులు అతిగా మద్యం సేవించినట్టు స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలిని ఎస్ఐ తులసీరామ్, ఏఎస్ఐ డేవిడ్, రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గొల్లపాలెం పోలీసులు కేసు నమోదుచేశారు.



అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

బ్లూ ఎకానమీ ప్రాజెక్టుపై చర్చించిన పవన్

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు9: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అడవులు, సైన్స్‌అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ పర్యావరణ శాస్త్రవేత్తలు అవనీష్‌కాంత్, సిద్ధార్థలతో సమీక్షించారు. రాష్ట్రంలో సముద్ర వనరుల సమర్థవినియోగం, బ్లూఎకానమీ ప్రాజెక్టు అమలు అంశాలపై చర్చించారు. ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టు అమలుకు వరల్డ్ బ్యాంకు అందిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయాలను బ్యాంకు ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరించారు. అదే తరహాలో ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలుచేసేందుకు వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ రమణమూర్తి, శాస్త్రవేత్త సత్యకిరణ్ రాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆకస్మికంగా ప్లజర్ వాహనం దగ్ధం

మలికిపురం, ఆగస్టు9: మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో ప్లజర్ వాహనం దగ్ధమైంది. రామరాజులంకకు చెందిన ఓ యువకుడు శుక్రవారం పెట్రోల్ నింపుకుని బయటికి వస్తుండగా కింది భాగం నుంచి మంటలు వ్యాపించడంతో బండిని వదిలి పరుగులు తీశాడు. సమీపంలోని ఒక మెకానిక్ పెట్రోల్ బంకులోని మంటలు ఆర్పే పరికరంతో ప్రయత్నం చేసినప్పటికీ మంటలు ఆగలేదు. ఈ సంఘటనలో వాహనం మొత్తం దగ్ధమైంది. తర్వాత పోలీసులు వచ్చి ఆరా తీశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్‌జేసీ సుబ్బారావు

భీమేశ్వరాలయ ఈవోపై ఆర్‌జేసీ విచారణ

ద్రాక్షారామ, ఆగస్టు 9: ద్రాక్షారామ భీమేశ్వరాలయం ఈవో పీటీవీ సత్యనారాయణపై వచ్చిన అవినీతి ఆరోపణలపై శుక్రవారం దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణ ప్రారంభించారు. మంత్రి సుభాష్ ఆలయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని కోరడంతో దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్‌జేసీ విచారణ నిర్వహించారు. పైండావారి సత్రంలో ఆలయ ఈవో పీటీవీ సత్యనారాయణపై ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన వ్యక్తుల నుంచి ఆర్‌జేసీ ఫిర్యాదులు స్వీకరించారు. రథం నిర్మాణంలో అవకతవకలు, దాతలు పలు కార్యక్రమాలు నిర్వహించగా వాటికి దేవస్థానంలో ఖర్చు నమోదు చేసినట్లు తదితర ఆరోపణలపై ఫిర్యాదులు స్వీకరించినట్టు ఆర్‌జేసీ తెలిపారు. దేవస్థానంలో గత ఐదేళ్లలో జరిగిన అంశాలపై ఆరుగురు అధికారులతో కూడిన కమిటీ రికార్డులు పరిశీలన జరుపుతోందని, విచారణ పూర్తయ్యాక కమిషనరుకు నివేదిక అందజేస్తామని ఆర్‌జేసీ సుబ్బారావు తెలిపారు..



వ్యవసాయశాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న పురందేశ్వరి తదితరులు

రాష్ట్రంలో జాతీయ మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి : పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు9: జాతీయ మామిడిబోర్డును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయాలని, తోతాపురి మామిడిని కనీస మద్దతు ధరల జాబితాలో చేర్చి టన్నుకు రూ.25 వేలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, ఆ జిల్లా బీజేపీ అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి తదితరులతో కలిసి శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్‌లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా చేరి రైతులను దోచుకుంటున్నాయన్నారు. జాతీయ మామిడి బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా దీన్ని అడ్డుకోవచ్చని వివరించారు. దీనిపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రధానితో చర్చించి మామిడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పురందేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆరోపణలు రుజువు చేస్తే మంత్రి, ఎమ్మెల్యే

పదవికి రాజీనామా చేస్తా

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అంబాజీపేట,ఆగస్టు9: హైదరాబాద్‌లో గంజాయి కేసులో పట్టుబడిన వ్యక్తులు తన అనుచరులని జగన్ సొంత ఛానెల్‌లో ప్రచారం చేయడంపై మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఛానెల్‌లో చేసిన ఆరోపణలు రుజువుచేస్తే తన మంత్రి పదవికి, శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని మంత్రి సుభాష్ సవాలు విసిరారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. గంజాయిని అరికట్టేందుకు అమ్ముతున్న వారి సమాచారం తెలిపితే చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తన సొంత డబ్బులు రూ.5 వేల రివార్డును ప్రకటించానని తెలిపారు. దీనికి జగన్ సొంత ఛానెల్ వక్రీకరించడం తగదన్నారు. గంజాయిని పెంచిపోషించిన వైసీపీ ప్రభుత్వం యువత భవిష్యత్‌తో ఆడుకున్నదన్నారు. గంజాయిని అరికట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కార్మిక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కార్మికశాఖలో 3 వేలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన రూ.3 వేల కోట్లను జగన్ ప్రభుత్వం దోచుకుందన్నారు. కార్మికుల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.450 కోట్లు కేటాయిస్తుందని, వీటిని కార్మికుల కోసం ఖర్చుచేయకుండా వారి ఆరోగ్యంతో ఆటలాడుకుందన్నారు. అలాగే బాలకార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

చెల్లని వర్గీకరణ జిల్లాల వారీగా ఎలా చేస్తారు : మాజీ ఎంపీ హర్షకుమార్



రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 9: భారత రాజ్యాంగంలో 341 ఆర్టికల్ సవరణ లేకుండా వర్గీకరణ చెల్లదు. అటువంటిది రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎలా చేస్తారని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్, మాజీ ఎంపీ హర్షకుమార్ ప్రశ్నించారు. రాజమహేంద్రవరం రాజీవ్‌గాంధీ విద్యా సంస్థలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రిజర్వేషన్లు క్రమేపీ ఎత్తివేసేలా సుప్రీంకోర్టు తీర్పు ఉందన్నారు. క్రీమీ లేయర్‌ను కేంద్రం గుప్పెట్లో పెట్టుకుని ఒక్క వర్గీకరణ అధికారాన్ని మాత్రం రాష్ట్రాలకు చుట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ సవరణ లేకుండా వర్గీకరణ చెల్లదన్నారు. జిల్లాల వారీగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం అవివేకమన్నారు. విజయవాడ బసవపున్నయ్య ఆడిటోరియంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం శనివారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నామని, అందులో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

12 నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

ప్రత్తిపాడు, ఆగస్టు 9: ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12నుంచి 14వరకు 2రోజులు పాటు మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు తెలిపారు. పంచాయతీరాజ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై ఈ శిక్షణ ఉంటుందని ఎంపీడీవో వివరించారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం

జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్

ప్రత్తిపాడు, ఆగస్టు 9: బీజేపీ బలోపేతమే లక్ష్యంగా జిల్లాలో పార్టీ శ్రేణులు పని చేయాలని జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ చెప్పారు. ప్రత్తిపాడులోని రాజా కింగ్‌బాబు రాజు స్వగృహం వద్ద శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గ కన్వీనర్ సింగిలిదేవ్ సత్తిరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రామ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ప్రధాని మోదీ పిలుపుమేరకు ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించాలని కోరారు. సమావేశంలో మండలాధ్యక్షుడు కందా వీరాస్వామి, చిట్రా పాపారావు, ఇంటి లోవరాజు, ఊటా శ్రీను, పడాల నాగు, కూరాకుల రాజా, కొల్లా శ్రీనివాస్, కర్రి ధర్మరాజు, కించు జోగిరాజు,మదినే బాబ్జి, లవుడు శ్రీను, గట్టెం సీతారాం పాల్గొన్నారు.

సామర్లకోట: బీజేపీ అభివృద్ధికి పనిచేసిన ప్రతీ కార్యకర్తకూ పార్టీలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ పేర్కొన్నారు. సామర్లకోటలో శుక్రవారం బీజేపీ కార్యాలయాన్ని రామ్‌కుమార్ ప్రారంభించారు. పార్టీ పట్టణ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు.

హిందువులపై దాడులను నిరసిస్తూ ఆందోళన

పిఠాపురం, ఆగస్టు 9: బంగ్లాదేశ్‌లో హిందువులపై అమానుషంగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ పట్టణంలో బంగారమ్మ రావిచెట్టు సర్కిల్ వద్ద విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్, బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌హసీనా రాజీనామా తర్వాత ఆ దేశంలోని అతివాద జీహాదీ శక్తులు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహిస్తున్నారని, వారికి సంబంధించిన ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ప్రతినిధులు ఆరోపించారు. హిందువుల రక్షణకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో భజరంగదళ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, దాట్ల వెంకటసూర్యనారాయణరాజు, కృష్ణమాచార్యులు, సురేంద్రదత్త, కోటేశ్వరరావు, కొండేపూడి శివ, సత్తిబాబు, ఈశ్వరరావు,రమణ ఉన్నారు.

'కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

పెద్దాపురం, ఆగస్టు 9: పెద్దాపురం నుంచి వడ్లమూరు వెళ్లే రహదారిలో ఉన్న ఎపెక్స్ ఫ్రోజన్ ఫుడ్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. వేతనాలు పెంపుదల కోసం ఫ్యాక్టరీ ఎదుట మహిళా కార్మికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. వారికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. సీఐటీయూ నాయకుడు దారపురెడ్డి క్రాంతికుమార్ మాట్లాడుతూ పరిశ్రమలో మహిళా కార్మికులు రూ.330 వేతనం ఇస్తున్నారని, వారికి రూ.400 పెంచాలని, వేతనంతో కూడిన వారాంతపు సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో సీతారామారావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడిగట్ల సత్తిబాబు, నీలపాల సూరిబాబు, వడ్డి సత్యనారాయణ, కూనిరెడ్డి అప్పన్న, దారపురెడ్డి కృష్ణ, ఎస్.శ్రీనివాస్, అరుణ్ ఉన్నారు.

'సమగ్ర దర్యాప్తు జరపాలి'

సామర్లకోట, ఆగస్టు 9: మండలంలోని పెదబ్రహ్మదేవంలో పంచాయతీ అనుమతులు లేకుండా ఒక్కరూపాయి పన్ను చెల్లించకుండా అక్రమంగా నిర్మించిన భవనంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలకు తప్పుడు డోర్‌నంబర్లు నమోదు చేసి ఎలా ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారో సమగ్ర దర్యాప్తు జరపాలని, ఈ అక్రమాలలో బాధ్యత వహించిన సామర్లకోట మండల విద్యాశాఖాధికారి, విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ, వైద్యఆరోగ్య శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని పెదబ్రహ్మదేవం గ్రామ ఎంపీటీసీ మలకల సూర్యారావు డిమాండ్ చేశారు. తక్షణం చర్యలు తీసుకోకుంటే సామర్లకోట ఎంఈవో కార్యాలయం ఎదుట గ్రామస్తులతో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

'స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి'

ప్రత్తిపాడు, ఆగస్టు 9: యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్యబాబు, నియోజకవర్గ బీసీ సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని చినశంకర్లపూడి గ్రామంలో శుక్రవారం ఎస్‌బీఐ సేవా కేంద్రాన్ని తమ్మయ్యబాబు, మీ సేవా కేంద్రాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో కంచెర్ల ప్రసాద్, షేక్ సుభాన్, భద్రరావు, పి. వెంకటేశ్వరరావు, తొండ గణేష్, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'గోమాతలను కాపాడుకోవాలి'

తొండంగి, ఆగస్టు 9: గోమాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఏకొత్తపల్లి కందంబ క్షేత్రంలో నూతన గోశాలను ఆయన ప్రారంభించారు. సనాతన ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కదంబక్షేత్రంలో గోశాల నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. అనంతరం గోమాతకు పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భూమానంద భారతి, టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

'దళితులందరూ ఐక్యంగా పోరాడాలి'

కాకినాడ సిటీ, ఆగస్టు 9: ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ అని, దీనికి వ్యతిరేకంగా దళితులందరూ ఐక్యంగా పోరాడాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేఎస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపులో భాగంగా ఇంద్రపాలెం బ్రిడ్జి అంబేడ్కర్ విగ్రహం వద్ద కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సురేష్‌కుమార్, కె.సింహాచలం, నాయకులు విప్పర్తి శ్రీనివాస్, కె.పద్మనాభం, పి.కృష్ణ,దళిత సంఘాల నాయకులు రాపాక రాజకృష్ణ, కె.మణిబాబు పాల్గొన్నారు.

కాకినాడలో సీఐటీయూ ధర్నా

కాకినాడ సిటీ, ఆగస్టు 9: మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై క్విట్ ఇండియా స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలు సిద్ధపడాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్ హెడ్‌పోస్టాఫీసు వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో మోదీ అనుసరించిన కార్పొరేట్ అనుకూల విధానాలు దేశంలో పేదరికాన్ని పెంచాయన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, రూరల్ కన్వీనర్ టి.రాజా పాల్గొన్నారు.

నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

తొండంగి, ఆగస్టు 9: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొమ్మనాపల్లిలో మందకృష్ణ మాదిగ, ప్రధాని మోదీ, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పెదపూడి గవరయ్య, కాకాడ నాగేశ్వరరావు, సింగన్న, ఉండ్రాసపు గంగాధర్ తుమ్మలపల్లి నాని, అడ్డాల నాగేశ్వరరావు, అడ్డాల అప్పారావు, శివకోటి సహదేవుడు, గ్రామ టీడీపీ నేతలు కోన రాంబాబు, కుర్రా నానాజీ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం

సామర్లకోట, ఆగస్టు 9: సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం దాత తలుపుల అంజన్‌కుమార్ కుటుంబసభ్యుల సౌజన్యంతో నిర్మించనున్న బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కొబ్బరికాయ కొట్టి శ్రీకారంచుట్టారు. భీమేశ్వరాలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ఏపీఎస్ ఆర్టీసీ రిక్వెస్ట్ బస్టాప్ నిర్మాణానికి ముందు కొచ్చిన దాత అంజన్‌కుమార్‌ను అభినందించారు. టీడీపీ, జనసేన నాయకులున్నారు.

'ఆదిత్య' వైస్ చాన్సలర్‌గా శ్రీనివాస్

గండేపల్లి, ఆగస్టు 9: మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఎంబి శ్రీనివాస్‌ను నియమించినట్టు ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. వైస్ చాన్సలర్ శ్రీనివాస్‌కు ఆదిత్య వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దేశవిదేశాల్లో వివిధ విభాగాల్లో పనిచేసిన విశేష అనుభవం గల శ్రీనివాస్ నేతృత్వంలో ఆదిత్య యూనివర్శిటీ విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ మరింత అభివృద్ధి చెందాలని అభినందనలు తెలియజేశారు.

జేఏసీ సభ్యుల సంబరాలు

కాకినాడ సిటీ, ఆగస్టు 9: ఒలింపిక్స్‌లో ఇండియా హాకీ టీమ్ కాంస్య పతకం సాధించిన సందర్భంగా జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ వద్ద జేఏసీ టీమ్ సభ్యులు విద్యార్థులకు శుక్రవారం స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాకీ టీమ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి శ్రీను, దుర్గాప్రసాద్, బలసాడి శ్రీను పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన అనంతలక్ష్మి దంపతులు



సర్పవరం జంక్షన్, ఆగస్టు 9: కెఎస్‌పీఎల్ అతిథి గృహంలో ఉన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని శుక్రవారం కాకినాడరూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్తిబాబులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలందజేశారు. ఈ సందర్భంగా కాకినాడరూరల్ నియోజకవర్గంలోని సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఆలయాలకు శ్రావణ శోభ!

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



సామర్లకోటలో వరలక్ష్మీ వ్రతపూజలు



గొల్లప్రోలు రూరల్: అపర్ణాదేవికి అలంకరణ



తుని రూరల్: మహాలక్ష్మికి గాజుల అంకరణ

సామర్లకోట, ఆగస్టు 9: శ్రావణ శుక్రవారం సందర్భంగా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపుర సుందరి అమ్మవారి సన్నిధిలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతపూజలలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబులతో వేదమంత్రోచ్ఛారణల మధ్య వ్రతపూజలు, కథావృత్తాంతాన్ని సమగ్రంగా వివరించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్ హాజరై మహిళలకు దాతలు సమకూర్చిన పూజాసామగ్రి గాజులు, పసుపు, కుంకుమ, గాజులు తోరాలు అమ్మవారి రూపు, పూలు, అరటిపళ్ళు, కొబ్బరికాయలు, ప్రసాదాలను అందజేశారు. 500 మంది మహిళలు ఈ వ్రతపూజలలో ఆసీనులయ్యారు. అనంతరం నిత్యాన్నదాన పథకంలో సుమారు వెయ్యిమంది భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. అంతకుముందు భీమేశ్వరాలయంలో తెల్లవారుజామునుంచీ విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తనయుడు రంగనాగ్, నాయకులున్నారు.

తుని రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక పీఠం తపోవనం క్షేత్రంలో శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో శ్రావణ మాస పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆశ్రమంలో నాగదేవతలకు విశేష ఫల పంచామృతాభిషేకం, ఆయుష్ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో వేదిక్ యూనివర్శిటీ నుంచి కూచిపట్ల హనుమద్ ఘనాపాటి, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీ విష్ణు భట్ల లక్ష్మినారాయణ ఘనాపాటి, ప్రత్యేక వేద శాస్త్ర పండితులు వేద భవనం శ్రీరామ ఘనాపాటి, పండితులు పాల్గొన్నారు. తునిలోని చిట్టూరీస్ మెట్రో ప్రాంగణంలో శ్రీ వరహ మహాలక్ష్మి సర్వ సౌభాగ్యదాయినిగా అనుగ్రహించారు. అమ్మవారికి సుప్రభాత పూజ, అభిషేక అర్చన, కుంకుమార్చనపూజలు వేద పండితులు నిర్వహించారు.

కరప: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు వందలాది మంది మహిళలు, యువతులు విచ్చేసి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ప్రధానార్చకులు పెద్దింటి అనంతాచార్యులు, గోపాలకృష్ణలు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, అభయాంజనేయస్వామివార్లకు విశేష పూజలు చేశారు. ఈవో కె.తిరుమలరవితేజ, సిబ్బంది చీర్ల శ్రీను పూజల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ఫొటో, రూపు, గాజులు, పసుపు, కుంకుమ, కంకణాలను అందజేశారు.

పెద్దాపురం: పట్టణ, మండల పరిధిలోని ఆలయాల్లో శ్రావణ శుక్రవార పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మరిడమ్మ దేవస్థానంలో స్వర్ణపుష్పార్చన కార్యక్రమం ఏసీ చేబ్రోలు రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు, ధర్మవరం, ఒమ్మంగిలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాలు వద్ద మహిళలు కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పూజలు చేశారు. రాచపల్లిలోని అరుణాచలేశ్వర ఆలయంలో అపీత కుచాంబఅమ్మవారికి పూలు, కూరగాయలతో విశేష అలంకరణ, పూజలు చేశారు. ధర్మవరం విజయదుర్గ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

రౌతులపూడి: మండల గ్రామాల్లో గల దుర్గాదేవి ఆలయాలు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. రౌతులపూడి ఆలయంలో పూజారి చిట్టెం బాను బాబు ఆధ్వర్యంలో కుంకుమపూజలు నిర్వహించారు.

గొల్లప్రోలు: పట్టణంలోని బస్టాండు, ఈబీసీ కాలనీ, కరణంగారితోట తదితర ప్రాంతాల్లో కనకదుర్గమ్మ ఆలయాలను భక్తులు దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు. గొల్లప్రోలు శివాలయంలోని రాజరాజేశ్వరీఅమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

గొల్లప్రోలు రూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో అపర్ణా సమేత నాగేశ్వరస్వామికి కుంకుమపూజలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. భక్తులు అధికంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి పూజాదికార్యక్రమాలు నిర్వహించారు.

స్థిరంగా సుద్దగడ్డ వరద

జగనన్న కాలనీవాసుల రాకపోకలకు బోటు ఏర్పాటు



బోటుపై రాకపోకలు సాగిస్తున్న కాలనీవాసులు

గొల్లప్రోలు, ఆగస్టు 9: సుద్దగడ్డ వరద ఉధృతి స్థిరంగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపునీరు సుద్దగడ్డ(కొండ)కాలువలోకి చేరి వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. గొల్లప్రోలు పట్టణ శివారులోని జగనన్న కాలనీకి వెళ్లే రహదారిపై ఐదున్నర అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహిస్తోంది. కాకినాడ ఆర్డీవో కిషోర్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రకటనకు అనుగుణంగా కాకినాడ నుంచి బోటు తీసుకువచ్చారు. శుక్రవారం కాలనీవాసులు బోటు ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. సుద్దగడ్డ వరద నీటిలో సూరంపేట చిక్కుకుంది. వరద నీటితో ఉధృతితో పంటపొలాలు ముంపులోనే కొనసాగుతున్నాయి. గొల్లప్రోలు పట్టణం, మండలంలోని గ్రామాల్లో 2వేల ఎకరాల్లోని వరి, పత్తి, మిర్చి, కాయగూరలు తదితర పంటలు వరద నీటిలో ఉన్నాయి. అంధకారంలో చిక్కుకున్న గొల్లప్రోలు పట్టణ శివారు జగనన్నకాలనీకి వెళ్లే రహదారికి వెళ్లే మార్గాలుకు వెలుగులు కల్పించే పనులు ప్రారంభించి రాత్రికి పూర్తి చేశారు. గొల్లప్రోలు పట్టణ శివారులోని సూరంపేటకు వరద నీటిలో ఎడ్లబండిపై తాగునీరును పంపించారు.

'రైతులను ఆదుకుంటాం'

గొల్లప్రోలు రూరల్: అకాల వర్షాలు, సుద్దగడ్డ వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాల ఆదుకుంటామని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వరద ముంపునకు గురైన పొలాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. టీడీపీ పట్టణ, మండలాధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, ఉలవకాయల దేవేంద్రుడు పలువురున్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : చినరాజప్ప



సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

పెద్దాపురం, ఆగస్టు 9: దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో దివ్యాంగుల ఉపకరణాలను అందించేందుకు నిర్వహించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల కోసం రూ.6 వేలు పెన్షన్ అందించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ నిలిచిందని, దివ్యాంగుల సంక్షేమానికి భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, మాజీ ఎంపీటీసీ గుత్తుల సూర్యావతి, కమిషనర్ కేవీ పద్మావతి, ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి పాల్గొన్నారు.

నగరాన్ని క్లీన్‌గా ఉంచేందుకు సహకరించాలి : కమిషనర్

కార్పొరేషన్ (కాకినాడ), ఆగస్టు 9: నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని..తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని నగరపాలక కమిషనర్ భావన సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా శుక్రవారం కమిషనర్ కొండయ్యపాలెంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఎంహెచ్‌వో పృధ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. అన్న క్యాంటీన్లకు వచ్చే వారికి రుచి, శుచికరమైన భోజనాన్ని అందించాలని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులకు కమిషనర్ భావన సూచించారు. ఈనెల 15 నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో భోజన తయారీ, సరఫరాపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. వాకలపూడిలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వంటశాలను శుక్రవారం పరిశీలించారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

» జిల్లా కలెక్టర్ » పలుచోట్ల ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



ప్రత్తిపాడు: సభలో ప్రసంగిస్తున్న కలెక్టర్



కాకినాడ రూరల్: అక్కాలో గిరిజన నృత్యం చేస్తున్న బాలికలు

ప్రత్తిపాడు, ఆగస్టు 9: మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో కృషి చేస్తున్నామని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం పాండవులపాలెం గిరిజన బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గిరిజన దివంగత నేత కొమరంభీం తదితర నేతల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆశ్రమ పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటి గిరిజన జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల నివాస ప్రాంతాల అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతామని అయితే సబ్‌ప్లాన్‌ఏజెన్సీ గిరిజన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు లక్ష్యాల సాధనకు బాగా చదువుకోవాలని సూచించారు. జిల్లాలో గిరిజన సంక్షేమ అభివృద్ధిని గిరిజన సంక్షేమాధికారి కె.విజయశాంతి వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు, ఎంఈవో వి.రాజబాబు, వై.అచ్చిరాజు, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం కె.చామబాయ్, సీఆర్పీ రాంజీ ప్రసాద్, గంగాధర్, ఉపాధ్యాయులు సుంకర శ్రీనివాస్, ఎస్ఐ పవన్‌కుమార్, సీడీపీవో ఆర్‌లక్ష్మి పాల్గొన్నారు.

జేఎన్టీయూకే: కాకినాడ జేఎన్టీయూకే యూనివర్శిటీ తరపున ఏజెన్సీలోని 2 గిరిజన గ్రామాలను దత్తత తీసుకుని అక్కడి పిల్లలు, పెద్దలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ తెలిపారు. వర్శిటీలోని సెనేట్ హాల్లో ఎస్సీ ఎస్టీ లైజన్ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షత వహించగా వీసీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. క్యాంపస్‌లోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. రెక్టార్ కేవీరమణ, డైరెక్టర్లు బాలకృష్ణ, బీటీ కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

కాకినాడ రూరల్: అక్కా ఎంఎస్ఎన్ కాకినాడ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ ప్రశాంతశ్రీ అధ్యక్షతన ఆదివాసీ దినోత్సవాన్ని న్విహించారు. విద్యార్థినుల గిరిజన నృత్యప్రదర్శన, జానపద గీతాలు అలరించాయి. ప్రొఫెసర్ కమలకుమారి, అధ్యాపకులు పోచయ్య, అజయ్ రతన్, స్టీఫెన్, వరప్రసాద్, మధుకుమార్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఏలేశ్వరం: ఆదివాసీల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా ఆధ్వర్యంలో పరిమతడిక గ్రామంలో గిరిజన సంఘం సభ్యులు పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సోమల కుశల, నాగులపల్లి అర్జునుడు, గజ్జల రాంబాబు పాల్గొన్నారు.

జగ్గంపేట: గోవిందపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జక్కంపూడి రాజు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నాగులపల్లి అచ్చారావు, కోరుకొండ మరియ్యమ్మ పాల్గొన్నారు.

శంఖవరం: పెదమల్లాపురంలో విద్యార్థులు, జీపీఎస్ పెదామల్లాపురం సిబ్బంది, ఆదివాసీ నాయకులు వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పించారు. ఆదివాసీ నాయకులు బచ్చల గంగ, కించి అప్పలకొండ, భూసరి బాలరాజు ఉన్నారు.

విద్యాభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలి

విద్యాకమిటీలకు నాయకుల అభినందన



పిఠాపురం: వర్మను కలిసిన విద్యాకమిటీ చైర్మన్లు

పిఠాపురం, ఆగస్టు 9: పాఠశాలల్లో విద్యాభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ సూచించారు. పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన విద్యాకమిటీ ఎన్నికల్లో మండలపరిషత్, జిల్లాపరిషత్, మున్సిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల మేనేజ్‌మెంట్‌కమిటీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, సభ్యులుగా ఎన్నికైన ప్రతినిధులు శుక్రవారం టీడీపీ కార్యాలయంలో వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని వర్మ అభినందించారు. విద్యాకమిటీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

రౌతులపూడి: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో హైస్కూల్ అభివృద్ధికి కృషి చేయాలని రౌతులపూడి హైస్కూల్ నూతన చైర్మన్‌ను మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్కరరావు కోరారు. శుక్రవారం చైర్మన్‌ను సలీం ఆయన నివాసంలో మాజీ ఎంపీపీ, టీడీపీ యువనేత ఇటంశెట్టి అశోక్‌ను మర్యాదపూర్వకంగ జనసేన నేతలు నిర్దా నాగు, పకుర్తి సతీష్, గౌతు గంగాధర్, రమేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

ఏలేశ్వరం: టీడీపీ కార్యాలయంలో నగర పంచాయితీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మేనేజ్‌మెంట్ కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్, కర్రోతు గాంధీ, కటకం వెంకటలక్ష్మీ, గుడే రమ్య సిహెచ్. దుర్గ, సుంకర శ్రీను, పోట్నూరి సత్యవతి, వాస శివ, దారబర్ల శ్రీనువాసు, బాలి సుజాత, సభ్యులకు టీడీపీ పట్టణాధ్యక్షులు మూది నారాయణస్వామి, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పి.రమేష్, పెంద్ర శ్రీను, రాయుడు చిన్న టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కొండెవరంలో ఎన్నిక వాయిదా

కొత్తపల్లి, ఆగస్టు 9: కొండెవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం జరగాల్సిన పాఠశాల విద్యాకమిటీ ఎన్నిక కోరంలేక వాయిదా పడింది. ఈనెల 17న నిర్వహిందుకు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఉత్తర్వులు జారీ చేసినట్టు ఎంఈవో వేణుగోపాల్ తెలిపారు.

బాధితురాలికి సాయం



బాధితురాలికి సాయం అందజేస్తున్న రమేష్

జగ్గంపేట, ఆగస్టు 9: రాజపూడికి చెందిన గార్ల రాజేశ్వరి పూరిళ్లు ఇటీవల వర్షాలకు కూలిపోయింది. జనసేన పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ రాజేశ్వరి కుటుంబానికి 100 కిలోల బియ్యం, కూరగాయలు ఇచ్చి సాయ చేశారు. మండలాధ్యక్షులు రామకృష్ణ, తుమ్మల ఫణీంద్ర, తుమ్మల స్వామి మ నోజ్, మాదాపూర్ వీరబాబు, గ్రామ అధ్యక్షులు ఖిలాని శివాజీ, సిదిరి శివ, దుర్గ, అబ్బులు ఉన్నారు. తంటికొండకి చెందిన బదిరెడ్డి నాని ఇటీవల అనారోగ్యానికి గురవడంతో తుమ్మపల్లి పరామర్శించారు.

డీఈవో ఆకస్మిక తనిఖీలు

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు



పటవలలో విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో

తాళ్లరేవు, ఆగస్టు 9: జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గత 8నెలలుగా 35సెలవుల వాడకం సరైన సెలవు రికార్డులు నిర్వహణ లేనందున షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ఎంఈవో ఎ.మంగాయమ్మ తెలిపారు. కోరింగ హైస్కూల్‌లో నాడు-నేడు పనులు, భోజన పథకం అమలు తీరు పరిశీలించి పాఠశాల నిర్వహణపై తీరుపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ షోకాజ్ నోటీసులిచ్చారు. తాళ్లరేవు ఎంఈవో కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు వివరాలు సేకరించి డ్రాప్ అవుట్ బాక్స్ నందు గల విద్యార్థులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో ఉమ, సీఆర్పీలు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖాధికారుల విచారణ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

తొండంగి, ఆగస్టు 9: ఏకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుపై విద్యాశాఖాధికారులు శుక్రవారం విచారణ జరిపారు. అన్నంలో పురుగు వచ్చిందని, నాణ్యత సక్రమంగా లేదని కొందరు విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీవైఈవో వెంకటేశ్వరరావు, ఏడి నాగేశ్వరరావు విచారణ జరిపారు. నాణ్యతపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలించి నివేదిక ఉన్న తాధికార్లకు అందిస్తామన్నారు. ఎంఈవోలు షేక్ బాబ్జి, అనిశెట్టి సుబ్బిరెడ్డి, హెచ్‌ఎంలు మాణిక్యం, సుబ్బారావు ఉన్నారు.

గండేపల్లి ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

గండేపల్లి, ఆగస్టు 9: గండేపల్లి ఎస్ఐగా శివనాగబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాజమండ్రి 3టౌన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఎస్ఐగా కొనసాగిన రామకృష్ణ వీఆర్‌కు వెళ్లారు. ఎస్ఐ నాగబాబు మాట్లాడుతూ గండేపల్లిలో హైవే ఎక్కువ ఉండడంతో రోడ్డు ప్రమాదాల కేసులు ఎక్కువ కనిపిస్తున్నాయని వాటి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం, ఆగస్టు 9: రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. 11 గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలనర్పించి పూర్ణాహుతి గావించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవో రమేష్‌బాబు, సూపరింటెండెంట్ ఐవీ రామారావు పాల్గొన్నారు.

శాశ్వత అన్నదాన పథకానికి విరాళం

పెద్దాపురం, ఆగస్టు 9: మండల పరిధిలోని తిరుపతి శృంగారవల్లభస్వామి దేవస్థానం శాశ్వత అన్నప్రసాద వితరణ పథకానికి విశాఖపట్టణానికి చెందిన కాకరపర్తి రఘు, శిరీష దంపతులు రూ.1,16,116 విరాళాన్ని దేవస్థానం ఈవో వడ్డి శ్రీనివాసరావుకు అందజేశారు. దాతకు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని అందజేశారు.

వయనాడ్ బాధితులకు విరాళం

గండేపల్లి, ఆగస్టు 9: కేరళలో వయనాడ్ బాధితులకు అండగా గండేపల్లి ఆశావర్కర్ల ఆధ్వర్యంలో గ్రామస్తులు, పెద్దలు, బంధుమిత్రులు సహకారంతో రూ.35,515 విరాళాలను సేకరించి కేరళ సహాయక నిధికి శుక్రవారం జమ చేశారు. ఎన్.లలిత, కె.శాంతి, జి.దివ్య, ఎన్.భాగ్యవతి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గండేపల్లి, ఆగస్టు 9: విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటనపై గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేటకు చెందిన బొండా నూకరాజు కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి గోడలు తడుపుకోవడానికి బోరు మోటారు స్విచ్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందాడు. అతడి కుమారుడు భవానీశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ జీఎస్ఎన్ మూర్తి కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ఏలేశ్వరం, ఆగస్టు 9: శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను శుక్రవారం మండలంలో మర్రివీడు, పరిమతడిక, జె.అన్నవరం, తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట, మార్కండేయ పు రం, సి.రాయవరం గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, స్థానిక నాయకులు పంపిణీ చేశారు.

తల్లి పాల వారోత్సవాలు

తాళ్లరేవు, ఆగస్టు 9: తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది ఐసీడీఎస్ కేంద్రంలో శుక్రవారం సామూహిక శీమంతాలు, ర్యాలీ నిర్వహించారు.